సెల్‌టవర్ పనులు నిలిపివేయాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

శంషాబాద్ రూరల్, మార్చి 10: ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న సెల్‌టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని కోరుతూ సోమవారం శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట కాపుగడ్డ కాలనీవాసులు కొలన్ ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంషాబాద్ పట్టణంలోని కాపుగడ్డకాలనీలో 2024 మే నెలలో ఓ ఇంటిపై సెల్ టవర్ నిర్మాణం పనులు చేయడానికి రావడంతో స్థానికులు అడ్డుకున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ నుంచి అనుమతి ఉన్నట్లు 2024 మేలో కలిసిన పత్రాలను తాజాగా ఇద్దరు పోలీస్ అధికారులను తీసుకొచ్చి కాలనీవాసులను భయపెడుతూ సెల్ టవర్ పనులు చేపడుతున్నారు. దీంతో ఇక్కడ సెల్‌టవర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కాలనీవాసులతో కలిసి బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. తాము అనుమతి ఇవ్వలేమని చెబుతున్న శంషాబాద్ మున్సిపల్ అధికారులకు సెల్‌టవర్ నిర్వాహకులు తీసుకొచ్చిన పత్రాలను చూపించినట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం పనులు నిలిపివేయడంతో వెళ్లిపోయిన నిర్వాహకులు తిరిగి అవే పత్రాలను తీసుకొచ్చి భయపెట్టడం ఏమిటని నిలదీశారు. సెల్ టవర్ పనులు నిలిపివేసే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సెల్ టవర్ నిర్మాణం పనులు నిలిపివేయిస్తామని మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆందోళన చేసిన వారిలో మాజీ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సభ్యుడు ప్రదీప్‌రెడ్డి, జగ్జీవన్‌రెడ్డి, బుత్కు శ్రీనివాస్‌యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, వంశీయాదవ్, వీరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, వినయ్,స్వామి, మల్లేష్, శ్రీను, కమలమ్మ, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కాపుగడ్డకాలనీ వాసులు, బీజేపీ నాయకులు

13 నుంచి 17 వరకు క్రికెట్ టోర్నమెంట్

హిమాయత్‌నగర్‌లో కార్యాలయంలో ఏఐవైఎఫ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

హిమాయత్ నగర్, మార్చి 10: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 13 నుంచి 17 వరకు ఉస్మానియా యూనివర్సిటీలోని క్రికెట్ గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నెర్లకంటి శ్రీకాంత్ తెలిపారు.ఆ టోర్నమెంట్‌కు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ సోమవారం హిమాయత్ నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యంలో కీలక భూమిక పోషించారని, అలాంటి మహనీయుడిని స్మరిస్తూ ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ టోర్నమెంట్‌ను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఆసక్తిగల యువత సెల్ నెంబర్లు 7386690103, 8885173361 సంప్రదించాలని కోరారు.

దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షల వెల్లువ

బంజారాహిల్స్, మార్చి 10: ఎమ్మెల్యే కోటాలో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్సీగా అభ్యర్థిత్వం దక్కించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దాసోజు శ్రవణ్‌కు ఖైరతాబాద్‌లోని అన్ని డివిజన్ల నుంచి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ సోమవారం దాసోజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బంజారా డివిజన్ బీఆర్ఎస్ నేత జేజోల రాజు స్థానిక కార్యకర్తలు తదితరులున్నారు.

సమస్యలు తలెత్తకుండా చూడాలి జలమండలి ఎండీని కోరిన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్,మార్చి 10: రహ్మత్‌నగర్ డివిజన్‌లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కోరారు. సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి వేసవిని దృష్టిలో పెట్టుకుని బస్తీలు, కాలనీలు ఎక్కువగా ఉన్న రహమత్ నగర్‌లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని కోరారు.

పద్మశ్రీ కాలనీలో జలమండలి అధికారుల పర్యటన

బండ్లగూడ పద్మశ్రీ హిల్స్ కాలనీలో స్థలాన్ని పరిశీలిస్తున్న జలమండలి అధికారులు

బండ్లగూడ, మార్చి 10: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్‌లో నీటి ఎద్దడిపై రెండు రోజులుగా నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో ప్రజలు మంచినీటి కోసం గగ్గోలు పెట్టారు. దీంతో జలమండలి అధికారులు సోమవారం పద్మశ్రీ హిల్స్ కాలనీలో అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యటించారు. మంచినీటి ట్యాంకు నిర్మించేందుకు అనువైన స్థలం కోసం పరిశీలించినట్లు వారు తెలిపారు. దీంతో కాలనీవాసులు రిలే నిరాహార దీక్షను తాత్కాలికంగా ఉపసంహరించుకున్నట్లు పేర్కొన్నారు. పద్మశ్రీ హిల్స్ కాలనీని సందర్శించిన వారిలో జలమండలి అధికారులు డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, సీజీఎం ఆనంద్ నాయక్, జీఎం మహేందర్ నాయక్, డీజీఎం మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

పలువురికి సన్మానం

వాకర్స్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ అయిన స్నేహిత వాకర్స్ క్లబ్ సమావేశాన్ని సోమవారం ఎర్రగడ్డ డివిజన్ కల్యాణ్ నగర్ వెంచర్-3 కాలనీలో నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ లింగా ప్రకాశ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. దైనందిత జీవితంలో నడక అనేది ఎంతో ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన క్లబ్ మహిళలను సన్మానించారు. సమావేశంలో స్నేహిత వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎం.శాంతిప్రియ, మాజీ అధ్యక్షురాలు మల్లాది విజయలక్ష్మి, అరుణకుమారి, గూడూరి విజయలక్ష్మి, శైలజా మోహన్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. - ఎర్రగడ్డ, మార్చి 10

అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ..

బోర్‌వెల్ ఏర్పాటు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ అన్నారు. అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో సోమవారం రెండు లక్షలతో బోర్‌వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. విద్యార్థులకు నీటి సమస్య ఎదురు కాకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బోర్‌వెల్ ఏర్పాటుకు సహకరించిన కాంట్రాక్ట్ శ్రీనివాస్‌రెడ్డి, బొక్క బాల్‌రెడ్డి, జీవితరెడ్డి, కొమురయ్య, పాఠశాల పూర్వ విద్యార్థులకు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శ్రీలత, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు రజియా బేగం, సాయిప్రసాదరావు, రంగారెడ్డి, జ్యోతి, జకీరాబేగం - మైలార్‌దేవ్‌పల్లి

సమస్యల పరిష్కారానికి కృషి

రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

ఉప కమిషనర్ రవికుమార్

బండ్లగూడ, మార్చి 10: రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఉప కమిషనర్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మూడు ఫిర్యాదులు అందినట్లు రవికుమార్ తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులకు అందజేయడంతో పాటు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాజ్యాధికారం కోసం పద్మశాలీలు ఉద్యమించాలి

అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి

నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కందగట్ల స్వామి

హిమాయత్‌నగర్,మార్చి 10: పద్మశాలీలకు జనాభా ప్రాతిపదికన రాజ్యాధికారంలో వాటా కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుర్యంతల, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటక రూపా సదాశివ్‌తో కలిసి కందగట్లస్వామి మాట్లాడారు. పద్మశాలీలకు ఒక రాజ్యసభ, రెండు ఎమ్మెల్సీలు, ప్రభుత్వ కార్పొరేషన్లకు చైర్మన్ పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనా భా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని కోరారు. పద్మశాలీ మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేసిన పద్మశాలి కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నేతలు అవ్వారు భాస్కర్, రాంచందర్, మెతుకు సత్యం, గుర్రం శ్రావణ్,అమర్, నరేందర్, రాకేష్, బండారి లక్ష్మి, రేఖ, పద్మ, సునీత, ప్రవల్లిక, శశికళ, సౌమ్య పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళి

బండ్లగూడ, మార్చి 10: సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆమె చిత్రపటానికి జై భీమ్ జయరాం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్- జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్ల కాడి సూర్యం, సామ భూపాల్ రెడ్డి ,కోరని బాలరాజు ,కోరని శ్యామ్, పచ్చ నర్సింగ్ రావు,పచ్చ శ్రీనివాస్,సత్యనారాయణ, రాజు ముదిరాజ్ ,కృష్ణమా చారి,పంబాలరాజు,మంగలారం శ్రీనివాస్,గొడుగు సంజీవ, యాదమ్మ యాదవ్,దుంబాల జాన్సీ,ఎడ్లకాడి చంద్రశేఖర్,బి.ఆర్.సుమన్,నాగులపల్లి వెంకటేష్,కవ్వగూడెం గౌతమ్,తదితరులు పాల్గొన్నరు.

సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జై భీమ్ జై రామ్ ఉత్సవ కమిటీ సభ్యులు

చీటింగ్..ఆపై బెదిరింపులు

ఎస్ఐ ఫిర్యాదుతో కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 10: చీటింగ్ కేసులో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లిన ఎస్ఐ పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు బెదిరింపులకు దిగిన వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. టోలీచౌకి సమీపంలోని అరవింద్‌నగర్‌లో నివాసం ఉంటున్న మహ్మద్ మాజిద్ మీద అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఓ చీటింగ్ కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు అత్తాపూర్ ఎస్ఐ వెంకన్నతో పాటు మరో కానిస్టేబుల్ రాఘవేందర్ ఆదివారం సాయంత్రం మాజిద్ ఇంటికి వెళ్లారు. ఇంటిబయట ఉన్న మాజిద్ సోదరుడు జావెద్‌కు ఈ వ్యవహారం గురించి చెప్పడంతో తాను లోనికి వెళ్లి సోదరుడిని తీసుకుని పీఎస్‌కు వస్తానని వెళ్లాడు. ఎంతసేపటికీ అతడిని తీసుకురాకపోవడంతో జావెద్‌ను పిలవడంతో లోపలనుంచి బయటకు వచ్చి తన సోదరుడు మాజిద్ ఇంట్లో లేడంటూ బుకాయించాడు. అంతకు ముందే ఇంట్లో ఉన్నాడని చెప్పావు కదా అని ఎస్ఐ వెంకన్న నిలదీయడంతో ఆగ్రహానికి లోనైన జావెద్ పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. ఆదివారం ఎలా వస్తారని. మీ సంగతి చూస్తానంటూ హెచ్చరించాడు. అంతటితో ఆగకుండా ఎస్ఐ వెంకన్నను అడ్డుకున్నాడు.

దీంతో వెనక గేటు నుంచి జావెద్ పారిపోయాడు. దీంతో తమను బెదిరింపులకు గురి చేయడంతో పాటు నిందితుడిని తప్పించాడని, విధులు అడ్డుకున్నాడంటూ అత్తాపూర్ ఎస్ఐ వెంకన్న ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నిందితుడు జావెద్ మీద బీఎన్ఎస్ 221, 351(2), 249 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అభివృద్ధి పనులు పూర్తిచేయండి

జోనల్ కమిషనర్ వెంకన్నను కలిసి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 10: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జోనల్ కమిషనర్ వెంకన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో రోడ్లు గోతులమయంగా మారి నడిచేందుకు సైతం వీలు లేనిస్థితికి చేరుకున్నాయన్నారు. ఇదే విషయాన్ని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలోనే పనులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

కిస్మత్పూర్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాంచంద్రారావు

బండ్లగూడ, మార్చి 10. కిస్మత్పూర్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి. రామ్ చంద్రారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీలోని ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను రెండోసారి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఏ.రా మచంద్రా రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా విట్టలయ్య, కోశాధికారిగా మధుసుదనారావు, గౌరవ అధ్యక్షులుగా ఏ. సత్తయ్య గౌడ్, ఎం దశరథ్ ముదిరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామ్ చందర్ రావు మాట్లాడుతూ.. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్భాటాల కోసం పథకాలు..ఆచరణలో శూన్యం

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుధారాణి

హిమాయత్ నగర్ లోని ఎస్ ఎన్ రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ సుధారాణి , పాల్గొన్న మహిళలు

హిమాయత్ నగర్,మార్చి 10: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం పలు సంక్షేమ పథకాలను ఆర్భాటం కోసం ప్రకటిస్తున్నారే తప్ప ఆచరణలో ఏ మాత్రం అమలు కావడం లేదని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుధారాణి, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి . ప్రేంపావని, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ రజినీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. జ్యోతి, నగర ఎస్. ఛాయాదేవి ఆరోపించారు. బడ్జెట్ కేటాయింపుల్లో మహిళల వాటా ఎంత అనే అంశంపై సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ ఎన్‌రెడ్డి భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసమంటూ బడ్జెట్‌ను కేటాయించి వాటిపై ఏరకమైన సమీక్ష చేసి సంక్షేమ పథకాల ఫలాలను మహిళలకు ప్రభుత్వాలు అందించడంలేదని మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా మహిళలపై వేధింపులు, దాడులు జరుగుతున్నప్పటికీ వాటిని నిలువరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ నాయకురాలు నళిని, ఫమీదా, హైమావతి, అరుణ, కళమ్మ, చందన, సుజాత, విజయ, లక్ష్మి, దేవమ్మ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ శ్యామ్ బాబా నిషాన్ శోభాయాత్ర

అత్తాపూర్‌లో శ్రీ శ్యామ్ బాబా నిషాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్ శ్రీ శ్యామ్ మిత్ర మండల్ ఆధ్వర్యంలో ఈ శోభయాత్రను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. వందలాది మంది మహిళలు, పురుషులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. అత్తాపూర్ నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర బహదూర్‌పురా, పురానాపూల్, జుమేరాత్‌బజార్, బేగంబజార్ నుంచి కాచిగూడ శ్యామ్ బాబా ఆలయం వరకు కొనసాగింది. మార్గ మధ్యలో అనేక స్వచ్ఛంద సంస్థలు శోభయాత్రకు ఘన స్వాగతం పలికారు. విశ్వవ్యాప్తంగా అందరూ శాంతియుతంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి జీవించాలని ప్రతి సంవత్సరం ఈ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. - మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 10:

క్రికెట్ సంబురాలు: దుబాయిలో భారత్-న్యూజిల్యాండ్ మధ్య జరిగిన ఐసీసీ చాంపియన్ ట్రోఫీ లో భారత్ ఘన విజయాన్ని సాధించడాన్ని హర్షిస్తూ ఆదివారం అర్ధరాత్రి వందలాదిగా క్రికెట్ అభిమానాలు సెక్రటేరియేట్ ఎదురుగా సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి, జై హో భారత్ అంటూ కేరింతలు కొట్టారు.-ఖైరతాబాద్.

ముగ్గురు యువతులకు రెండు రోజుల జైలు

ఖైరతాబాద్, మార్చి 10: బహిరంగ ప్రదేశాల్లో వచ్చి పోయే వారిని ఆకర్షించేందుకు అసభ్యకరంగా ప్రవర్తించిన ముగ్గురు యువతలకు జైలు శిక్ష పడింది. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఇందిరానగర్ కు చెందిన జె. వైశు వేద (22), నజీరా బేగం (21), కె. శాన్విక (20)లు నిమ్స్ బస్‌స్టాండ్ వద్ద నిలబడి వచ్చిపోయే వారిని ఆకర్షిస్తూ అసభ్యకరంగా ప్రవర్తించడంతో పంజాగుట్ట పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు. వారికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది.

IN THE COURT OF THE 5TH SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 196 Of 2024

Between:
Md. Habeebullah Khan ...Plaintiffs
And
D. Rajarameshwar Reddy & Others ...Defendants

To
1) A. Dega Rajarameshwar Reddy, S/o. Subba Reddy, Aged 43 years, Occ: Business, R/o. #5-5-108/3, Manikyamma Colony, Opp: Bathel Church, Rajendra Nagar, Rangareddy Dist-500 030 - Defendant No. 1.
2) Mrs. Azhar Rizwana, W/o. Late Md. Abdul Razzak, Aged 50 years, Occ: Household, R/o. # 6-2-96, Flat No. 103, Aasra Towers, Khairatabad, Hyderabad - Defendant No. 3.

WHEREAS Plaintiff has instituted above suit against you for **Recovery of unpaid purchase money amounting to Rs. 35,35,145/- along with interest.** You are hereby summoned to appear in the court in person or by a pleader on 2nd day of April, 2025 at 10.30 AM, to answer the same, failing which the suit will be disposed/heard ex-parte against you.

Given under hand and seal of the Court, this the 3rd day of December, 2025.
(By Order of the Court)
Sd/- Sri E.AJAY KUMAR, Advocate
4-6-314/316, Esamia Bazar, Hyderabad-500 027, **Cell: 939018032,** mail: eajaykumar032@gmail.com

IN THE COURT OF THE HON'BLE II ND ADDL. JUNIOR CIVIL JUDGE CUM XIII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DIST. AT RAJENDRANAGAR
O.S. NO. 560 OF 2024

Between:
Poila Renuka & 5 others ...Plaintiffs
AND
The Tehsildar, Rajendranagar Mandal, Rangareddy District. ...Defendants

To
1) The Tehsildar, Rajendranagar Mandal, Rangareddy District.
2) All Concerned.

Please take note that the above suit vide O.S.No. 560 of 2024 filed by the plaintiffs against defendants to declare them as legal heirs of Late Poila Narasimha and the said suit is posted on 01-04-2025 for your appearance and counter if any, therefore you are hereby called upon to appear in person or through an advocate in the above suit before the above said court on 01.04.2025 at 10.30 AM, failing which the suit will be decided on the merits in your absence by the order of the Hon'ble Court.

Sd/- K. SREENATH, K.TULSIRAM, Advocates
Flat No. 140-C, Janapriya Apartments, Block-9, phase-1, Miyapur, Hyderabad-500 049,
Cell No. 9760918522.

ప్రత్యేక పూజలు

బోరబండ డివిజన్ సైట్-2 కాలనీలోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయ 17వ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ప్రారంభమైన కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగాయి. 108 కలశాలతో సర్వాభిషేకం పడి ప్రజ్వలన, భజన, పడి పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం, రాత్రి అల్పాహారంను భక్తులకు అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.లక్ష్మణ్ గౌడ్, కమిటీ సభ్యులు బాలకృష్ణ, కాశీరావు, విజయ తివారీ, సత్యనారాయణ, సోమేశ్, నాగరాజు, సంజీవరెడ్డి, గోవిందరావు, మురళి, శ్రీను, సింహాచలం పాల్గొన్నారు. - ఎర్రగడ్డ, మార్చి 10:

సంక్షేమం.. కేసీఆర్ అందించిన వరం

కవాడిగూడ, మార్చి 10: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేదింటి ఆడపడుచులకు కేసీఆర్ అందించిన వరం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తహసీల్దార్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి లబ్ధిదారులకు నిరాటంకంగా అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 141 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అందులో 44 కల్యాణలక్ష్మి, 97 షాదీముబారక్ చెక్కులు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహ, కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, నాయకులు ముఠా నరేష్, ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్‌పేట్, మార్చి 10: పద్మారావునగర్‌లోని హమాలీబస్తీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం బస్తీ నాయకులు ఆయనను కలిశారు. ఇటీవల మహాశివరాత్రి రోజున స్థానిక శివాలయానికి వచ్చిన సందర్భంలో ఆలయ పరిసరాల్లో ఫ్లోరింగ్ పాడైందని తాము ఆయనకు ఫిర్యాదు చేశామని అన్నారు. దీంతో స్పందించిన వెంటనే రూ.8లక్షల 50 వేల నిధులను మంజూరు చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఆ నిధులతో రెండు ఆలయాల చుట్టూ సీసీరోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యవం